బోనంతో బైలెల్లి.. అమ్మకు ప్రణమిల్లి



రసూల్‌పురా: శ్రావణమాస బోనాల జాతర సందర్భంగా ఆదివారం అన్నానగర్ అర్జున్‌నగర్, ఇందిరమ్మనగర్‌లో ఘనంగా బోనాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సదర్ బోనాలు సమర్పించిన అనంతరం బస్తీ వాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి పోచమ్మ, మైసమ్మ, పెద్దమ్మ, ఎల్లమ్మ నల్ల పోచమ్మ అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ క్రిశాంక్, బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్, కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు శ్రీ గణేష్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, సదా కేశవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పిడమర్తి రవి, శ్యాంసన్‌రాజు, ప్యారసాని రాంకుమార్, బల్వంత్ రెడ్డి, లాస్య నందిత, నివేదిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవులపల్లి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎస్. శ్రీనివాస్ అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

గాంధీ ఆస్పత్రిలో..

గాంధీఆస్పత్రి : సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో జీడీఎక్స్ సంస్థ, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బోనాల జాతర వేడుకలు ఆదివారం సందడిగా నిర్వహించారు. డప్పుల దరువులు, ఆటపాటలు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలతో వందలాదిమంది గాంధీ సిబ్బంది బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆస్పత్రి ప్రాంగణంలోని బంగారు మైసమ్మకు సమర్పించారు. సూపరింటెండెంట్ రాజారావు, ఆర్ఎంఓ–1 జయకృష్ణ, చీఫ్ డైటీషియన్ రమేష్, ఆర్ఎంఓలు రాము, వెంకటరమణ, యోగేందర్, జీడీఎక్స్ సంస్థ ప్రతినిధి రవికుమార్, ఏఐటీయూసీ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎండీ యూసఫ్, నరసింహ, ప్రతినిధులు లక్ష్మీబాయి, హసీనాబేగం, కిష్టమ్మ, రాధిక, సిబ్బంది పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అడ్డగుట్ట: బోనాల పండుగను పురస్కరించుకుని అడ్డగుట్ట డివిజన్‌లో వడ్డెర బస్తీలోని రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించారు. బ్యాండ్ మేళాలు, పోతరాజుల విన్యాసాలతో అమ్మవారి ఫలహార బండి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.



బోనాల వేడుకల్లో పాల్గొన్న గాంధీ సూపరింటెండెంట్ రాజారావు, ఆర్ఎంఓలు



పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



అమ్మవారిని దర్శించుకున్న వడ్డెర సంఘం అధ్యక్షుడు వేముల వెంకటేష్



ఊరేగింపుగా సదర్ బోనం సమర్పించేందుకు వస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



అమ్మవారిని దర్శించుకున్న సాయన్న కుమార్తెలు



బీరప్ప గుడి వద్ద డోలు వాయిస్తున్న గజ్జెల నాగేష్

క్లుప్తంగా...

సమస్యలా సంప్రదించండి

బన్సీలాల్‌పేట్: వీధి కుక్కల వల్ల ఇబ్బందులు పడుతున్నారా.. రోడ్డుపై వెళ్తుంటే వెంబడించి కరుస్తుంటే సంబంధిత అధికారులకు ఫోన్ చేస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. జీహెచ్ఎంసీలో ప్రత్యేక విభాగం ఇందు కోసం పనిచేస్తుందని సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు నేరుగా సంబంధిత అధికారికి ఫోన్ చేస్తే వెంటనే కుక్కలు పట్టే వాహనం మీ వద్దకు వస్తుందన్నారు. సంబంధిత అధికారిణి
పేరు: సద్గుణాదేవీ,
ఫోన్ నెంబర్ : **91779 04941**

దోమల సమస్యలపై..

దోమల సమస్యల పరిష్కారానికి జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఎంటమాలజీ విభాగం పనిచేస్తోంది. దోమలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో భారీ, చిన్న మిషన్లతో పాటు వాహనాల ద్వారా దోమల ఫాగింగ్ చేస్తారు. అందుకు సంప్రదించాల్సిన అధికారి
పి. దుర్గాప్రసాద్,
సీనియర్ ఎంటమాలజిస్ట్ **77023 04801**

ఓయూ ఇన్‌స్పెక్టర్‌గా ఆంజనేయులు



లాలాపేట: ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా ఆంజనేయులు పారుపల్లి నియమితులయ్యారు. ఇటీవల ప్రభుత్వం నగరంలో ఇన్‌స్పెక్టర్ల బదిలీ చేపట్టింది. దీంతో ఇప్పటి వరకు ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న భాస్కర్ బేగంపేట పీఎస్‌కు బదిలీపై వెళ్లారు. ఓయూ పీఎస్‌లో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న ఆంజనేయులు ఇక నుంచి ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించనున్నారు.

సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం ఇస్తున్న బస్తీవాసులు

లాలాపేట: బస్తీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఆదివారం ఓయూ క్యాంపస్‌లోని పలు బస్తీ వాసులు డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్‌రెడ్డిని ఆమె కార్యాలయంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. గత కొన్ని రోజుల నుంచి వీధి దీపాలు వెలుగక రాత్రి బస్తీల్లో చీకట్లు అలుముకుంటున్నాయన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు డ్రైనేజీ వ్యవస్థ ధ్వంసమై రోడ్లపై మురుగు నీరు ప్రవహిస్తుందన్నారు. వర్షాలకు పాడైన రోడ్ల మరమతులు చేపట్టాలని కోరగా ఆమె సానుకూలంగా స్పందించారన్నారు. వినతి ఇచ్చిన వారిలో ఖాజాపాషా, యాకూబ్, ఫయాజ్, షరీఫ్ ఉన్నారు.

స్ఫూర్తి నింపుతున్న మన్‌కీ బాత్



మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

లాలాపేట: దేశ ప్రధాని నరేంద్ర మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమం ప్రజల్లో స్ఫూర్తిని నింపేందుకు దోహదపడుతుందని బీజేపీ నాయకురాలు బండా కార్తీకరెడ్డి అన్నారు. ఆదివారం తార్నాకలో ప్రధాని మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని పార్టీ నేతలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కార్తీకరెడ్డి మాట్లాడుతూ.. దేశంలోని నలుమూలల నుంచి అనేక విషయాలను మోదీ తన ప్రసంగం ద్వారా దేశ ప్రజలందరికి తెలియజేయడం ద్వారా ప్రజల్లో దేశభక్తి పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరీ, కృష్ణ, రాజ్‌కుమార్, రాజేష్ పాల్గొన్నారు.

వృద్ధ పురోహితులకు అండగా ఉంటాం



వృద్ధ పురోహితులను సన్మానిస్తున్న దృశ్యం

లాలాపేట: రెండు తెలుగు రాష్ట్రాల్లోని పేద, వృద్ధ పురోహితులకు అండగా ఉంటామని తెలుగు పురోహిత అర్చక స్టేట్ వెల్ఫేర్ సొసైటీ నాయకులు తెలిపారు. ఆదివారం తార్నాకలో సొసైటీ మూడవ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాశీభట్ల పార్వతీశం, ఎండీ రామకృష్ణ, దేవులపల్లి కామేశ్వర శర్మ, ఆంజనేయ శర్మ పాల్గొని మాట్లాడారు. సొసైటీలో సభ్యత్వం పొందిన వారికి నెలకు రూ. రెండు వేల పింఛన్‌తో పాటు భీమా సదుపాయం, పెళ్లిళ్లు, తీర్థ యాత్రలకు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు వివరించారు. రానున్న రోజుల్లో సొసైటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం వృద్ధ పురోహితులను సత్కరించారు. సాయిబాబా, సత్యనారాయణ, రామశర్మ,కృష్ణప్రియ, సుధాకర్ చక్రవర్తి శర్మ,మురళి పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం



మాణిక్‌రావు ఠాక్రేకు పుష్పగుచ్ఛం ఇస్తున్న సాయిబాబా

చిలకలగూడ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలోని అన్ని స్థానాల్లోనూ అత్యధిక మెజార్టీతో విజయం సాధించి కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తా మని ఆ పార్టీ నాయకుడు నాగులూరి సాయిబాబా అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణిక్‌రా వు ఠాక్రేను ఆదివారం ఆయన కలిసి సికింద్రాబాద్‌కు సంబంధించి పలు అంశాలపై చర్చించినట్లు వివరించారు. మాణిక్‌రావు ఠాక్రే సూచన మే రకు నియోజకవర్గంలోని ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నట్లు సాయిబాబా తెలిపారు.

బాధ్యతల స్వీకరణ

అమీర్‌పేట: ఎస్ఆర్‌నగర్ డివిజన్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరావుకు పలువురు నేతలు అభినందనలు తెలిపారు. ఎస్ఆర్‌నగర్ పాత పోలీస్‌స్టేషన్‌లోని కార్యాలయంలో ఆదివారం ఆయనను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు మధుసూదన్ రావు, సంజయ్‌గాంధీ కాలనీ అధ్యక్షులు షాబాద్ శ్రీనివాస్‌రావు, శేఖర్, ప్రభు పాల్గొన్నారు.

ఇన్‌స్పెక్టర్‌గా రాంప్రసాద్

ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌గా రాంప్రసాద్‌ను నియమించారు. ఇదే స్టేషన్‌లో డీఐగా పనిచేస్తున్న రాంప్రసాద్‌ను అధికారులు లా అండ్ ఆర్డర్ ఇన్‌స్పెక్టర్‌గా నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న పొంగులేటి

రసూల్‌పురా: సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వంతో ఎలాంటి ప్రయోజనం లేదని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో–కన్వీనర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. ఆదివారం రసూల్‌పురాలో బీజేపీకి చెందిన జి.శ్యాంసన్‌రాజు, పద్మ దంపతులు, మూడవ వార్డు మహిళ మోర్చా వార్డు ఉపాధ్యక్షురాలు స్వరూపతో సహా పలువురు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్వకుంట్ల కుటుంబ పాలనతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని ఇక కంటోన్మెంట్ విషయానికి వస్తే కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనిదని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని, రాష్ట్ర ప్రభుత్వాధీనంలో ఉందని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో ఇక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో విలీనం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న కంటోన్మెంట్‌లో పార్టీ నిర్వహించిన సర్వే ప్రకారం టికెట్ ఎవరికి కేటాయించినా కలిసికట్టుగా అభ్యర్థిని గెలిపించి పార్టీకి పూర్వవైభవం తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అష్రాఫ్, అన్నానగర్ మురళి, మహేష్, బాలరాజు, ఏసురత్నం, రాహుల్ పాల్గొన్నారు.

పర్మనెంట్ కోసం పదేళ్లుగా పోరాటం

వర్సిటీల కాంట్రాక్టు అధ్యాపకులు



వినోద్‌కుమార్‌కు వినతి పత్రం ఇస్తున్న అధ్యాపకులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉద్యోగాల పర్మనెంట్ కోసం వర్సిటీల కాంట్రాక్టు అధ్యాపకులు పదేళ్లుగా పోరాడుతున్నామని వర్సిటీల అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ నేతలు పేర్కొన్నారు. ఆదివారం వర్సిటీల రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బొయినపల్లి వినోద్‌కుమార్, మంత్రులు నిరంజన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, జగదీశ్వర్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌కు వినతి పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ డాక్టర్ పరుశురాం మట్లాడుతూ.. ఉద్యోగాల పర్మనెంట్ కోసం గతంలో సీఎం కేసీఆర్‌ను, మంత్రులు, ఉన్నత విద్య మండలి అధికారులు, వైస్ ఛాన్స్‌లర్లకు వినతి పత్రాలు సమర్పించినా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందన్నారు. కాంట్రాక్టు అధ్యాపకులను పర్మనెంట్ చేస్తామని సీఎం కేసీఆర్ మూడుసార్లు హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ పై మౌనం వీడాలని కోరారు. నేడు (31న) జరిగే క్యాబినెట్ సమావేశంలో పర్మనెంట్ చేయాలని వినతిలో కోరారు.

ఫీజుల చెల్లింపులో ర్యాంకుల పరిమితి ఎత్తివేయాలి



మాట్లాడుతున్న లింగంగౌడ్

ఉస్మానియా యూనివర్సిటీ: ఫీజుల చెల్లింపులో బీసీ, ఈబీసీ విద్యార్థులకు ర్యాంకుల పరిమితిని ఎత్తివేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10 వేల ర్యాంకులోపు విద్యార్థులకు ఫీజులు చెల్లించి ఆపైన వచ్చిన ర్యాంకు వారికి చెల్లించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం నిర్ణయంతో బీసీ విద్యార్థులు ఇంజినీరింగ్ తదితర ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ కాలేజీల్లో లక్షకు పైగా ఫీజులుండగా ప్రభుత్వం చెల్లించేది కేవలం రూ. 35 వేలు మాత్రమే అన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు తరహా బీసీలకూ పూర్తిఫీజు చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ నేతలు సింగం నగేష్, బొడ్డుపల్లి సంజీవ్ పాల్గొన్నారు.

ఆర్యసమాజ్‌లో ఉచిత వైద్యశిబిరం

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి డివిజన్ మేడిబావి ఆర్యసమాజ్ హాల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ సామల హేమ ప్రారంభించారు. కుట్టివెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష నేతృత్వంలో ఆసుపత్రి బృందం రోగులకు వైద్యసేవలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హేమ, డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో సాధారణ అస్వస్థత ఏర్పడినా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలన్నారు. అనంతరం కార్పొరేటర్ హేమ నేతృత్వంలో బీదలబస్తీ ప్రాంతంలో దోమల నివారణ కోసం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు నిర్వహించారు. జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం నిర్వహించిన ప్రదర్శనను హేమ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ విభాగం అధికారులు శ్రీనివాస్, సునీత, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సామల హేమ

ఘనంగా టీజీవీపీ ఆవిర్భావ దినోత్సవం



జెండావిష్కరణలో పాల్గొన్న నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ: తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ విద్యార్థి పరిషత్తు (టీజీవీపీ) 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టీజీవీపీ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ప్రశాంత్ ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం మిలిటెంట్ ఉద్యమాలు చేసిన టీజీవీపీ నేడు నిరుద్యోగ, విద్యార్థుల సమస్యల పై పోరాడుతుందన్నారు. వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నాగయ్య, ఓయూ అధ్యక్షులు రాజేష్, రవీంద్ర రాజు, రఘు, సతీష్, మహేందర్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య



సికింద్రాబాద్: సీతాఫల్‌మండి రైల్వేస్టేషన్ సమీపంలోని అప్‌లైన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. సీతాఫల్‌మండి రైల్వేస్టేషన్ సమీపంలో మృతదేహం పడి ఉన్నట్టు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి ఆరా తీయగా ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతుడికి దాదాపుగా 60 ఏళ్లు ఉంటాయని రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు.

తాగునీటి పైపులైన్ పనులు ప్రారంభం



పనులకు శంకుస్థాపన చేస్తున్న రామకృష్ణ

కంటోన్మెంట్: కంటోన్మెంట్‌లో ఉచిత నీటి పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలతో కోతలు విధిస్తోందని బోర్డు సభ్యుడు రామకృష్ణ ఆరోపించారు. ఐదో వార్డు కాకాగూడలో రూ.50 లక్షల నిధులతో మంచినీటి పైపులైను, సంజీవయ్య నగర్‌లో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీలో అర్హులైన వారందరికీ ఉచితంగానే మంచినీటిని సరఫరా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, కంటోన్మెంట్‌లో మాత్రం ఆధార్ లింక్ సహా పలు నిబంధనలు పాటించిన వారికే నీరిస్తామని చెబుతోందని అన్నారు. ఆది నుంచీ రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ పట్ల వివక్ష చూపుతోందన్నారు. నేరుగా కంటోన్మెంట్‌కు రావాల్సిన టీపీటీ నిధులను సైతం తన ఖాతాలోకి మళ్లించుకుంటూ దారుణంగా మోసం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భానుక మల్లికార్జున్, ఏ. పరుశరామ్, వార్డు అధ్యక్షుడు వినయ్, మన్నె శ్రీనివాస్, శంకర్, బిక్షపతి, నరేందర్, భూమయ్య, అనిల్, భాస్కర్, సంతోష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలి




మాట్లాడుతున్న అనిల్‌కుమార్

రసూల్‌పురా: అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి లీడర్ డెవలప్‌మెంట్ మిషన్ కో–ఆర్డినేషన్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు. ఆదివారం లీ ప్యాలెస్‌లో ఎల్‌డీఎమ్ కో–ఆర్డినేటర్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కంటోన్మెంట్ ఎస్సీ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి విజయానికి బీసీ, ఎస్టీ మైనార్టీ నాయకులు కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు. ఎస్సీ నియోజకవర్గంలో ఎస్సీలకే కాకుండా మిగిలిన వర్గాలకు పార్టీ పదవులు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అయూబ్ ఖాన్, బొల్లు కిషన్, షేక్ అబ్దుల్లా షోయల్, సిరాజ్, దేవేందర్, జమీల్, పిడమర్తి రవి, నరసింహ కన్నాన్, ప్యారసాని రామ్‌కుమార్, వినోద్ పాల్గొన్నారు.

అక్రమ పార్కింగ్, ఫుట్‌పాత్ ఆక్రమణలపై ఉక్కుపాదం

- ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించే వారిని ఉపేక్షించం
- నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం
- 'సాక్షి'తో ఉత్తర మండలం ట్రాఫిక్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి



బన్సీలాల్‌పేట్: సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పకడ్బందీ చర్యలతో ముందుకు సాగుతున్నాం. ట్రాఫిక్ జామ్ అయిన రోడ్లు, ప్రాంతాల్లో తమ సిబ్బంది యుద్ధ ప్రాతిపదిక క్రమబద్ధీకరించే దిశగా అడుగులు వేస్తున్నారు. పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటున్నామని నార్త్‌జోన్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్(ఏసీపీ) పటోళ్ల మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. సీఐడీలో పని చేసిన ఆయన పదోన్నతి అనంతరం ఇటీవల సికింద్రాబాద్ ట్రాఫిక్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించారు. ట్రాఫిక్ నిబంధనలు, తదుపరి చర్యల గురించి ఆయన 'సాక్షి'తో వెల్లడించారు.

ప్రశ్న: సికింద్రాబాద్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఏసీపీ: ఉత్తర మండలంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి గట్టి చర్యలతో ముందుకు సాగుతున్నాం. పెరుగుతున్న వాహనాల రద్దీకి తోడు.. ఉన్న రోడ్లపైనే ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి శ్రమిస్తున్నాం. సమస్య ఉత్పన్నమైన ప్రాంతాల్లో గంటల తరబడి రోడ్లపై వాహనాలు నిలువకుండా వెంటనే తమ సిబ్బందిని రంగంలోకి దించి ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు.

ప్రశ్న: ఉత్తర మండలం ట్రాఫిక్ కార్యకలాపాల గురించి..

ఏసీపీ: ఉత్తర మండలం ట్రాఫిక్ పరిధిలో గోపాలపురం, మహంకాళి, మారేడ్‌పల్లి, తిరుమలగిరి, బోయిన్‌పల్లి, బేగంపేట్ ట్రాఫిక్ స్టేషన్లు ఉన్నాయి. ఈ పరిధిలో ఎక్కడ కూడా ట్రాఫిక్ సమస్యలు లేకుండా పకడ్బందీ కార్యకలాపాలతో ముందుకు సాగుతున్నాం. ట్రాఫిక్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం.

ప్రశ్న: మీ పరిధిలో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే రోడ్లు, ప్రాంతాలు..వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు..

ఏసీపీ: తమ పరిధిలో అనేక చౌరస్తాలతో పాటు.. జంక్షన్లు, రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయి. ముఖ్యంగా సంగీత్ చౌరస్తా, ప్యాట్నీ చౌరస్తా–బైబిల్ హౌస్, ఆర్పీ రోడ్డు, బేగంపేట్, ఆలుగడ్డ బావి, తిరుమలగిరి చౌరస్తా, కార్ఖానా, బోయిన్‌పల్లి అంబేడ్కర్‌చౌరస్తా, ప్యారడైజ్, ఎంజీ రోడ్డు, మెట్టుగూడ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఎక్కువగా ఉంది. ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ కాకుండా ఎప్పటికప్పుడు తమ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ క్లియర్ చేస్తున్నాం. ముఖ్యంగా పిక్ సమయాల్లో ఉదయం సాయంత్రం వేళల్లో తమ సిబ్బంది రోడ్లపైనే ఉంటూ ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తారు.

ప్రశ్న: ప్రధాన రోడ్లు, ఇంటర్నల్ రోడ్లపై అక్రమ పార్కింగ్, ఫుట్‌పాత్‌ల ఆక్రమణపై తీసుకుంటున్న చర్యలు..

ఏసీపీ: రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ గంటలు, రోజుల తరబడి పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నాం. సదరు పార్కు చేసిన వాహనానికి రూ. 1,6 00 వరకు చలాన్లు వేస్తున్నాం. ఫుట్‌పాత్‌ల ఆక్రమ ణలను తొలగిస్తున్నాం. పాదచారులు రాకపోకలు సాగించడానికి ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లు వ్యా పార కార్యకలాపాలకు కేంద్రాలుగా మారాయి. దీంతో పాదచారులు రోడ్డుపై నడుస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. ముందుగా సదరు వ్యాపా రులకు అవగాహన కల్పించి వినకుంటే ఆక్రమణదారులపై ఎఫ్ఐఆర్ కేసులు నమోదు చేస్తున్నాం.

ప్రశ్న: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు..

ఏసీపీ: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఉదయం, సాయంత్రం వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్తుంటారు. ఆయా ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తుంటారు. ప్రయాణికులు సాఫీగా తమ గమ్యస్థానాలకు చేరుకునేలా స్టేషన్ బయట అనేక చర్యలు తీసుకుంటున్నాం. 24 గంటల పాటు తమ సిబ్బంది రైల్వే స్టేషన్ ప్రాంతంలో విధుల్లో ఉంటారు. స్టేషన్ పరిసర రోడ్లపై ట్రాఫిక్ జామ్ కాకుండా అదే విధంగా తోపుడు బండ్లు, ఆటోలు, ఇతరత్రా వాహనాలు రోడ్డుపై పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటున్నాం.